


సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి రంగవల్లులు


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం






## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 09 జనవరి 2026 పేజీలు : 14





## ఇకపై నో హెల్మెట్.. నో ఫ్యూయల్

## 'పుర' నగారా మోగక ముందే.. మిర్యాలగూడలో

# హీటెక్కుతున్న రాజకీయం

మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే నల్గొండ జిల్లా మిర్యాలగూడలో రాజకీయం హీటెక్కు తుంది.. అధికార,ప్రతిపక్ష నాయకులు సోషల్ మీడియా వేదికగా పరస్పర విమర్శ నాస్త్రాలు సంధించుకు ంటున్నారు... పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ నాయకులు.. మారిన రాజకీయ పరిణా మాల నేపథ్యంలో.. కాంగ్రెస్‌లోకి చేరారు.




# 'ప్రజాజ్యోతి' కథనానికి స్పందన

### మట్టి అక్రమ రవాణా పై మైనింగ్ అధికారుల దాడులు, 7 టిప్పర్లు పోలీసులకు అప్పగింత

మిర్యాలగూడ, జనవరి 08,( ప్రజాజ్యోతి ): అక్రమ మట్టి రవాణా పై ఎట్టకేలకు మైనింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. 'మట్టి మాఫియా చేతిలో ప్రకృతి విలవిల'




అంటూ 'ప్రజాజ్యోతి' పత్రికలో వచ్చిన కథనాలకు స్పందించిన


ప్రజాజ్యోతి

07 Jan 2026 - Page 1

మట్టి మాఫియా చేతులో..

ప్రకృతి విలవిల

మాయమవుతున్న గుట్టలు.. కబ్జా పాలు అవుతున్న భూములు
రేయింబవళ్లు ఆగని అక్రమ మట్టి రవాణ
మట్టి టిప్పర్ల రాకపోకలకు ఎస్ ఎస్సీ నాల్ ధ్వంసం
ఎలాంటి అనుమతులు ఇవ్వలేదంటున్న అధికారులు
అధికారపార్టీ పేరు చెప్తూ కొనసాగుతున్న దందా
ఇప్పటికే 30 వేల టన్నులకు పైగా మట్టి తరలించారంటు ఆరోపణలు
ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి

3 లో..

మిర్యాలగూడలో జైవిధ్య భరితమైన, విలువైన వృక్షాలు కలిగిన గుట్టలు మట్టి మాఫియా చేతికి చిక్కిమాయమ వుతు న్నాయి... ఇసుక, కంకర వంటి సహజ వనరులను దోచేసే అక్రమార్కులంతా ఒక్కటై ఇప్పుడు దందాను రేయింబవళ్లు తేడా లేకుండా కొల్లగొ డుతుండటంతో ప్రకృతివిలవిల లాడుతుంది... అధికారం మార్పు జరిగిన ప్రతి సారీ.. ఆయా పార్టీ లోకి జంప్ చేస్తూ కీలక ప్రజాప్రతినిధి పేరు చెబుతూ... అధికారులను మామూళ్లతో మచ్చిక చేసుకుని.. లేదంటే ఒత్తిడి తీసుకువచ్చి.. తమ దందాను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు.

మైనింగ్ అధికారులు గురువారం మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం శివారులో అక్రమంగా మట్టి త్రవ్వకాలు, రవాణా జరుపుతున్న వ్యవహారం పై దాడి చేశారు. 7 టిప్పర్లను స్వాధీనం చేసుకొని, రూరల్ పోలీసులకు అప్పగించారు. అవంతి పురం గుట్టల్లో మట్టి తవ్వకాలు చేసేందుకు తమ శాఖ నుండి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్న అధికారులు అక్రమ వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకురావడంతో దాడి చేసి కట్టడి చేశారు.కాగా కంటి తుడుపు చర్యలుగా కాకుండా అక్రమార్కులపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని ప్రకృతి వనరులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## రెండు అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మిర్యాలగూడ, జనవరి 08,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మండలం ఆలగడప శివారులో గురువారం మూసీ నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై ఎం. లక్ష్మయ్య తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని నమ్మదగ్గ సమాచారం మేరకు ఆలగడప శివారులో పెట్రోలింగ్ చేస్తుండగా ఎలాంటి అనుమతులేని రెండు ఇసుక ట్రాక్టర్లు మిర్యాలగూడ వైపు వస్తూ పోలీసులను చూసి వాహనాలు వదిలి పారిపోవటంతో ట్రాక్టర్ల ను పోలీస్ స్టేషన్కు తరలించారు. ఆ ట్రాక్టర్లు ఆలగడప గ్రామానికి చెందిన ఎస్కే మజీద్, మచ్చ నారాయణస్వామి లకు చెందినవిగా గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయం ధనుర్మాస ఉత్సవాలు



# వావిళ్లపల్లిలో పందుల స్వైర విహారం

## ఇళ్లలోకి వస్తున్న పందులు



సంస్థాన్ నారాయణపురం,

జనవరి 08, (ప్రజాజ్యోతి) : గ్రామాలలో కోతులు కుక్కలు పందులతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి గ్రామంలో కోతులు కుక్కలు పందుల సంఖ్య విపరీతంగా పెరిగి పోయింది. దీంతో ప్రజలు నిత్యం వాటి నుంచి నాలా తిప్పలు ఎదుర్కొంటున్నారు. కోతులు కుక్కలు ప్రజలపై దాడులు చేస్తూ ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారు. వీటికి తోడు పందులు కూడా గ్రామాలలో ఎక్కువగా సంచరిస్తున్నాయి. వావిళ్ళపల్లి గ్రామంలో పందుల సంఖ్య పెరిగి ఇళ్ళ మధ్యలో తిరుగుతూ ఇళ్లలోకి వస్తున్నట్లు గ్రామ ప్రజలు వాపోతున్నారు. పందులు ఎటువంటి ఎదురు బెదురు లేకుండా ఇళ్లలోకి చొరబడి ఇంటిలోని సామాన్లను చిందర బంధర చేస్తున్నాయి. పూరి గుడిసెలు ఉన్న ప్రజలు పందులు, కుక్కలు, కోతులతో బాధలు పడలేక వీటిని గ్రామానికి దూరంగా పంపించాలని నూతన సర్పంచు పాలకవర్గాలను కోరుతున్నారు.

# అందుబాటులో 666 బస్తాల యూరియా... ఏవో పద్మజ

, రాజాపేట, జనవరి 8 (ప్రజా జ్యోతి) రాజపేట మండలంలో 666 బస్తాల యూరియా అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారిని పద్మజ గురువారం తెలిపారు. రేణికుంట పిఎసిఎస్ సొసైటీ, డీలర్ రైతు ఆగ్రోస్, బొందుగల సొసైటీ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులు ఆధార్ కార్డు పాస్ పుస్తకం జిరాక్స్ తెచ్చి తీసుకవెళ్ళవచ్చునని తెలిపారు. నూతనంగా బొందుగల సొసైటీ ఆన్లైన్ రిజిస్టర్ అయిందని, ఈ సొసైటీలో యూరియా 20 టన్నులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ మేరకు రైతులకు బొందుగల సొసైటీ నుంచి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పయ్యావుల ఎల్లయ్య, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూడిగె పెంటయ్య గౌడ్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నెమల మహేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్ ,వెంకటేశం, రాజపేట మండల మీడియా కన్వీనర్ ఇంజ నరేష్, పుట్ట శేఖర్, బాల్ద శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి రంగవల్లులు

- ఉత్సాహంగా భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలు
- ఆకాంక్ష ప్రాంగణానికి సంక్రాంతి శోభ
- ఐదుగురు విజేతలకు నగదు బహుమతులు
- పాల్గొన్న వారందరికీ ప్రత్యేక బహుమతుల ప్రధానం

హాలియా,జనవరి8(ప్రజా జ్యోతి)

సంస్కృతి సంప్రదాయాలకు సంక్రాంతి రంగవల్లులు ప్రతీక అని శతాబ్దాల నుంచి మన పూర్వీకులు వీటిని కొనసాగిస్తూ వస్తున్నారని వీటికి ఎనలేని ప్రాధాన్యం ఉందని ఆకాంక్ష పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు అన్నారు. గురువారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని స్థానిక ఆకాంక్ష ఉన్నత పాఠశాలలో ముందస్తు ఘనంగా సంక్రాంతి సంబరాలను నిర్వహించినారు. ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థినుల మాతృమూర్తులు ముగ్గుల పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొని వివిధ రంగులతో ముగ్గులు వేసి తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా ముగ్గులను అలంకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సాంప్రదాయాలకు రంగవల్లులు ప్రతీక అన్నారు. అనంతరం గెలుపొందిన మాతృమూర్తులకు



కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. మొదటి బహుమతి రూ. 5116 లు ద్వితీయ బహుమతి రూ. 3116 లు తృతీయ బహుమతి రూ. 1116 కన్సోలేషన్ బహుమతి రూ. 516 లు ఇద్దరికీ ముగ్గుల పోటీలలో పాల్గొన్నా ప్రతి ఒక్కరికీ ప్రత్యేక బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు,ప్రిన్సిపాల్ మోదాల రవీందర్,వైస్ ప్రిన్సిపాల్ మహమ్మద్ కరీం,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం ధనుర్మాస ఉత్సవాలు

## శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ కు సన్మానం

రామన్నపేట జనవరి 8 ( ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం సిరిపురం గ్రామం శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానంలో చైర్మన్ కట్ట దశరథ రెడ్డి మాట్లాడుతూ ధనుర్మాస ఉత్సవ 38 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నామని ఎన్నో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. అనంతరం రామన్నపేట చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ లవణం ఉపేందర్‌ను దేవస్థానం తరపున శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూడుదుడ్ల అనూష రమేష్, కొంగం వెంకటేశం, మొగిలి శ్రీనివాస్, గంజి నరేష్, కూనూరు వెంకటేశం, బూరి అంజయ్య, మరియు భక్తులు ఎల్ల సంజీవరెడ్డి, గజం సత్యనారాయణ, బదుగు రమేష్, జిల్ల శ్రీను, కాంగం జంగయ్య, అపం శ్రీను, పొట్టుత్తిని వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. దేవస్థాన అభివృద్ధికి చైర్మన్ చేస్తున్న సేవలను కొనియాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు భక్తుల ఐక్యతకు దోహదపడతాయని పలువురు పేర్కొన్నారు.

# గ్రీన్‌లాండ్ కోసం అవసరమైతే సైనిక చర్య

## మా వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయంటున్న అమెరికా

వాషింగ్టన్,

గ్రీన్‌లాండ్ అమెరికాలో భాగంగా మారాల్సిందేనని డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం స్పష్టం చేసింది. దానిపై నియంత్రణ సాధించేందుకు తమ వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయని, వాటిల్లో సైన్యాన్ని ఉపయోగించే అంశం కూడా పరిశీలనలో ఉందని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ కరోలిన్ లీవిట్ బుధవారం పేర్కొన్నారు . గ్రీన్‌ల్యాండ్ వ్యూహాత్మకంగా కీలకమైందని, ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి దానిపై నియంత్రణ అవసరమని అధ్యక్షుడు భావిస్తున్నారన్నారు. ఆ లక్ష్యం దిశగా ముందుకువెళ్లడానికి అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను పరిశీలించాలని తన బృందానికి సూచించారని చెప్పారు. వెనిజులా నేత నికోలస్ మదురోను సైనిక ఆపరేషన్ ద్వారా అమెరికా కస్టడీలోకి తీసుకున్న సంగతి తెలిసిందే. అప్పటినుంచి గ్రీన్‌లాండ్ పేరు వార్తల్లో వినిపిస్తోంది. గ్రీన్‌లాండ్ కావాలంటూ ట్రంప్ చేసిన ప్రకటన సంచలనంగా మారింది. దీనిపై 20 రోజుల్లో మాట్లాడతానంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆయన ప్రభుత్వంలో గతంలో పనిచేసిన కేటీ మిల్లర్ 'త్వరలో ' అనే పోస్టు పెట్టడం కలకలం రేపుతున్నాయి. దీంతో ఈ ద్వీపాన్ని అమెరికా తన నియంత్రణలోకి తీసుకుంటుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ట్రంప్ వ్యాఖ్యలను ఐరోపా దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. వ్యూహాత్మక, ఖనిజాలతో నిండి ఉన్న ఈ ఆర్కిటిక్ ద్వీపంపై హక్కు అక్కడి ప్రజలకే ఉంటుందని ప్రకటించాయి.

# అమరావతిలో రెండో విడత భూ సమీకరణ

## వడ్డమానులో ప్రారంభించిన మంత్రి నారాయణ

## లక్షన్నర వరకు రుణమాఫీకి మంత్రి హామీ

అమరావతి,

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో రెండో విడత భూ సమీకరణ ప్రారంభమైంది. తుళ్లూరు మండలం వడ్డమానులో మంత్రి నారాయణ ఈ ప్రక్రియను ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తుళ్లూరు, అమరావతి మండలాల్లోని ఏడు గ్రామాల రైతుల నుంచి ప్రభుత్వం సుమారు 16,666 ఎకరాలను సమీకరించనుంది. ఇందుకోసం ఈ రైతుల నుంచి అంగీకార పత్రాలను అధికారులు స్వీకరణ చేపట్టారు. ఈ ఏడు గ్రామాల రైతుల నుంచి స్వీకరించే భూమిని అంతర్జాతీయ క్రీడా పోటీల కోసం వినియోగిస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇక్కడే ఒలంపిక్స్ నిర్వహణ కూడా జరుగుతుందని అన్నారు. రాజధాని నిర్మాణం కోసం సేకరించిన భూమిని త్వరగా అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. మూడేళ్లలో అంతర్జాతీయ విమానాశ్రయం, క్రీడా ప్రాంగణం పూర్తిచేయాలని సీఎం చెప్పారన్నారు. రైతుల కౌలు పెంచేందుకు సీఎం ప్రాథమికంగా అంగీకరించారని మంత్రి చెప్పారు. ఈ నెల 6 వరకు రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయనున్నామని భూ సమీకరణ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి నారాయణ ప్రకటించారు.

## ఆత్మకూర్‌లో ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి రెండవ రోజు క్రీడలకు ముఖ్య అతిథిగా గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**ఆత్మకూరు ఎం జనవరి 8 (ప్రజా జ్యోతి)**

ఆరుట్ల కమల దేవి రామచంద్రారెడ్డి స్మారకార్థంతో నిర్వహిస్తున్న ఆత్మకూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న క్రీడోత్సవాలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్న. ఈ క్రీడోత్సవాల రెండవ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసాన్ని కూడా పెంపొందిస్తాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, సహనం,అలవడతాయని వివరించారు. ఆరుట్ల కమల దేవి రామచంద్రారెడ్డి విద్యా-సామాజిక రంగాలకు చేసిన సేవలు చిరస్మరణీయమని, వారి జ్ఞాపకార్థంగా నిర్వహిస్తున్న ఈ క్రీడోత్సవాలు విద్యార్థులకు ప్రేరణనిస్తున్నాయని ఆమె అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘం నాయకులు విద్యార్థులు వారి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణం క్రీడల సందడి, వాతావరణాన్ని సంతరించుకుంది.

## బ్రిలియంట్ స్కూల్‌లో ఘనంగా విజ్ఞానశాస్త్ర ప్రదర్శన

**ఆత్మకూర్ ఎం జనవరి 8(ప్రజా జ్యోతి)**

గురువారం బ్రిలియంట్ పాఠశాలలో విజ్ఞానశాస్త్ర ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తాము తయారు చేసిన వివిధ విజ్ఞాన ప్రాజెక్టులను ప్రదర్శించి తమ ప్రతిభను చక్కగా చూపించారు. విద్యార్థుల సృజనాత్మకత, విజ్ఞానంపై అవగాహనను ప్రదర్శనలు ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మాధవ రెడ్డి, పాఠశాల చైర్మన్ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, సర్పంచ్ బీసు ధనలక్ష్మిఉచందర్ గౌడ్ ఆయుర్వేద వైద్యురాలు డా. జయశ్రీ, ప్రిన్సిపల్ పావని కోటేశ్వరి, కోరే బిక్షపతి, సోలిపురం అరుణ తదితర నాయకులు పాల్గొన్నారు.



## 'పుర' నగారా మోగక ముందే..

# మిర్యాలగూడలో హీటెక్కుతున్న రాజకీయం

### సోషల్ మీడియా వేదికగా పరస్పర ఆరోపణల పర్వం

**మిర్యాలగూడ, జనవరి 08,( ప్రజాజ్యోతి ):**

మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో రాజకీయం హీటెక్కు తుంది..అధికార,ప్రతిపక్ష నాయకులు సోషల్ మీడియా వేదికగా పరస్పర విమర్శనాస్త్రాలు సంధించుకుంటున్నారు... పదేళ్లపాటు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ నాయకులు.. మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో.. కాంగ్రెస్ లోకి చేరారు. తాజా మాజీ చైర్మన్ తిరునగరు భార్గవ్ సైతం పదవి లో ఉండగానే హస్తం గూటికి చేరారు... కేటాయిస్తామంటూ కాంగ్రెస్ నాయకులు అంటున్నారని, ఇది హైదరాబాద్ స్థాయిలో ప్రచారం నడుస్తుందని ఆరోపణలు చేశారు.దీనికి కాంగ్రెస్ నాయకులు ధీటుగా బదులిస్తూ కాంగ్రెస్ పార్టీ పై గెలిచి అధికార దాహంతో బి ఆర్ఎస్ లో చేరిన చరిత్ర భాస్కర్ రావు దేనని, 2004లో స్కూటీ పై తిరిగిన భాస్కరరావు ప్రస్తుతం కోట్లకు పడగలెత్తాడని ఇదంతా అవినీతి సొమ్ము కాదా అంటూ ప్రత్యారోపణలు చేశారు.10 ఏళ్లుగా అభివృద్ధి పనుల పేరుతో బినామీలను ఏర్పాటు చేసుకొని కోట్ల రూపాయలు వెనకేసుకున్నాడని, క్రషర్ మిల్లులు, వందల ఎకరాలు రియల్ ఎస్టేట్ వెంచర్లు వేసి, ప్రభుత్వ భూములను కబ్జా చేసింది నియోజకవర్గంలో అందరికీ తెలుసంటూ కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు ప్రచారం చేస్తున్నారు.మరో అడుగు ముందుకు వేసి వ్యక్తిగత విమర్శలుచేసుకుంటున్నారు.




చెదిరిపోయిన క్యాడర్ ను తిరిగి అక్కున చేర్చుకునేందుకు బిఆర్ఎస్ నానా తంతాలు పడుతుండగా.. పదవులపై ఆశతో గతంలో బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన నాయకులు అక్కడ తమ అదృష్టం నెరవేరకపో వడంతోపాటు...పార్టీని నమ్ముకున్న వారికే పదవులు దక్కుతాయని కాంగ్రెస్ అధిష్టానం గట్టిగా చెబుతుండటం తో ఇక తమకు కాంగ్రెస్ లో పదవులు దక్కవనే ఆలోచనతో తిరిగి సొంత గూడైన బిఆర్ఎస్ లోకి వలసలు కొనసాగుతు న్నాయి...ఈ క్రమంలో సామాజిక మాధ్యమాలలో పరస్పర ఆరోపణలతో రెండు పార్టీలు పుర రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. మిర్యాలగూడ పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో చేరికల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భాస్కర రావు తనయుడు నల్లమోతు సిద్ధార్థ ఏకంగా కాంగ్రెస్ పార్టీ పై పెద్ద ఆరోపణ బాంబు పెల్చాడు. చైర్మన్ పదవి మొదలుకొని వార్డు కౌన్సిలర్ల సీట్ల వరకు వేలంపాట కొనసాగు తున్నాయని,చైర్మన్ టికెట్ కావాలంటే 5 నుండి 15 కోట్లు చెల్లించాలని , కౌన్సిలర్ సీటు కావాలంటే నగదు టేబుల్ పై పెడితేనే టికెట్ పట్టణానికి చెందిన ఓ సామాజిక కార్యకర్త సైతం గతంలో భాస్కర్ రావు చేసిన అభివృద్ధి పనులలో అవినీతి జరిగిందని,ఎక్కడ చర్చకైనా సిద్ధమంటూ బి ఆర్ ఎస్ నాయకులకు సోషల్ మీడియాలో సవాల్ విసిరుతున్నారు. ఇదిలా ఉంటే ప్రభుత్వం మున్సిపాలిటీ ఎన్నికల తేది పై ఎలాంటి ప్రకటన చేయకపోగా, రిజర్వేషన్ల ఖరారు అంశం ఊసేలేదు. అయినా సామాజిక మాధ్యమాలలో పరస్పర ఆరోపణలతోరాజకీయాలను వేడెక్కించడం మిర్యాలగూడలో చర్చనీయంశంగా మారింది.చినబాబు నేరుగా ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రం చేయడం కోసం తమ పార్టీపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారంటూ కాంగ్రెస్ నాయకులు అంటుండగా, కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మి ప్రజలు పట్టం కడితే ఒక్క పని చేయడం లేదంటూ టిఆర్ఎస్ నాయకులు అంటున్నారు. నోటిఫికేషన్ వెలువడక ముందే రాజకీయాలు ఈ విధంగా ఉంటే, ఈసారి పుర ఎన్నికలు మరింత ఘాటెక్కనున్నాయని పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**నార్కట్ పల్లి, జనవరి 8 ( ప్రజా జ్యోతి ):**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన పలు అభివృద్ధి పనులకు ఆయన స్థాపన చేశారు. మండల కేంద్రంలోని శ్రీ చైతన్య హై స్కూల్ నందు నిర్వహించిన పారిశుద్ధ్య కార్మికులకు, సంక్రాంతి పండుగ సందర్భంగా కిట్టును నార్కట్ పల్లి మండలంలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ పాలకవర్గ సభ్యులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వేముల వీరేశంమాట్లాడుతూ.. అభివృద్ధి పనుల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడతాయని, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతోపాటు, విద్యా వాతావరణాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్



జేరిపోతుల భరత్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, సట్టుసత్తయ్య, వేముల నరసింహ గౌడ్, చిరుమర్తి ధర్మయ్య, వడ్డే భూపాల్ రెడ్డి, పుచ్చకాయల వెంకటరెడ్డి, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, చిన్న, సమద్ పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి. ఎంవిఐ రాజ్ మహమ్మద్

**మునగాల జనవరి 08 (ప్రజా జ్యోతి):**

రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోదాడ ఎంవిఐ రాజ మహమ్మద్, మునగాల సిఐ రామకృష్ణారెడ్డి అన్నారు, గురువారం మండల కేంద్రంలోని స్థానిక న్యూ ప్రజ్ఞా హై స్కూల్ నందు జాతీయ రోడ్డు భద్రత మాసత్సవాల సందర్భంగా పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నియమా నిబంధనలపై అవగాహన సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ, ప్రతినిత్యం రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు మరియు వాహనదారులు ప్రమాదాల బారిన పడుతూ విలువైన తమ ప్రాణాలను పోగొట్టుకోవటమే కాకుండా తమను నమ్ముకున్న తమ కుటుంబాల భవిష్యత్తును కూడా నాశనం చేస్తున్నారని, అదేవిధంగా ఎంతోమంది వివిధ ప్రమాదాలలో అంగవైకల్యానికి గురై జీవితాంతం నరకయాతన అనుభవిస్తూ వారి కుటుంబాలను పోషించుకోవడానికి కూడా సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి దాపరిస్తుందని, కావున పాఠశాల దశ నుండి విద్యార్థులు రోడ్డు భద్రత నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ప్రతి పాఠశాలలో విద్యార్థినివిద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని వారు తెలిపారు, అదేవిధంగా పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు తమ ఇంటి వద్ద తమ కుటుంబ సభ్యులకు రోడ్డు భద్రత చర్యల గురించి, తెలియజేయాలని వారు తెలిపారు,



ప్రధానంగా రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించకపోవడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం, అధిక వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ సీటు బెల్టు ధరించకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణమని, కావున ప్రతి ఒక్కరు విధిగా రోడ్డు భద్రత నియమ నిబంధనలను తూచ తప్పకుండా పాటిస్తూ, హెల్మెట్ ,సీటు బెల్టు ధరించి వాహనాలు నడుపుతూ, మద్యం సేవించి వాహనాలు నడపకుండా వేగ నియంత్రణ పాటిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని వారు తెలిపారు, అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, నడిగూడెం ఎస్సై అజయ్ కుమార్, మోతే ఎస్సై అజయ్, న్యూ ప్రజ్ఞా హైస్కూల్ కరస్పాండెంట్ కాచాని కృష్ణమూర్తి, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నాంపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నాంపల్లి,జనవరి,08(ప్రజా జ్యోతి):కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో పేదల పాలిట వరంగా మారిన



సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం మండల కేంద్రంలో స్థానిక ప్రజాప్రతినిధులు మరియు మాజీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకుల సమక్షంలో 61 మంది లబ్ధిదారులకు 26 లక్షల 9 వేల రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఆర్లగూడెంలో ప్రధానమంత్రి జన్ ధన్ యోజన చెక్కుల పంపిణీ



**చిలుకూరు జనవరి 08 (ప్రజా జ్యోతి):**

ఆర్లగూడెం గ్రామంలో పి ఎం జె జె బి వై పథకం కింద తెలంగాణ గ్రామీణ బ్యాంకు అధికారులు లబ్ధిదారులకు బీమా క్లెయిమ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ డి ఎం వెంకట నాగ ప్రసాద్ పాల్గొని, సభ్యుడి మరణం సంభవించినప్పుడు రూ.2 లక్షల బీమా లాభం అందుతుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ సమత?? బ్యాంకు, పంచాయితీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

**ఎస్టీయు డైరీని ఆవిష్కరించిన ఎంఈఓ వెంకటేశ్వర్లు**

**మునగాల జనవరి 8 (ప్రజాజ్యోతి):**

మునగాల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో గురువారం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 2026 డైరీని ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.ఆ సంఘ వాల్ క్యాలెండర్, టేబుల్ పోస్టర్ ను ముకుందాపురం కాంప్లెక్స్ హెచ్ఎం ఎం.శోభన్ బాబు , నేలమర్రి కాంప్లెక్స్ హెచ్ఎం ఎం.రవికుమార్ ఆవిష్కరించారు.అనంతరం ఎంఈఓ, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లను ఎస్టీయు సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్టీయు మండల అధ్యక్షులు సత్తూరి బిక్షం మాట్లాడుతూ ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ పరీక్ష



మినహాయింపు ఇవ్వాలని కోరారు.బకాయిలో ఉన్న ఆరు డీఏలను,పీఆర్సీని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు ఎర్ర అంజన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.అరుణ్ కుమార్, కంచుగంటి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి జి.సుదర్శన్,శిరీష, శ్రీరామ్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి నమూనాల సేకరణపై మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన

**మునగాల జనవరి 08 (ప్రజాజ్యోతి):**

కేంద్ర ప్రభుత్వ స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాంలో భాగంగా మునగాలలోని మోడల్ స్కూల్లో విద్యార్థులకు మట్టి నమూనాల సేకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 7, 8, 9 తరగతుల విద్యార్థులకు మట్టి నమూనాల అవసరం, సేకరణ విధానాన్ని వ్యవసాయ అధికారులు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. రాజు, వ్యవసాయ విస్తరణాధికారులు, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జీపు జాతాలను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**నాంపల్లి,జనవరి, 08(ప్రజా జ్యోతి):**

జనవరి 9 నుండి 18 వరకు జీపు జాతాలను జయప్రదం చేయాలని నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల మండల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య మాట్లాడుతూ లేబర్ కోడ్స్, విబి రామ్ జీ చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సంస్కరణ బిల్లుల రద్దుకై జరిగే దేశవ్యాప్త ఉద్యమంలో భాగస్వాములు కావాలని, కార్మికులకి రైతులకి ప్రజలకి పిలుపునిచ్చారు. గత 11 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాకుండా రాష్ట్ర హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది. ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని అంబానీ వంటి బడా పెట్టుబడి దారులకు కట్టబెడుతున్నారు. అణు రంగంలోకి ప్రవేటు కంపెనీలకు అనుమతిస్తూ అనుచట్టం చేయడం దుర్మార్గమని వారన్నారు. ఈనెల 19న జిల్లా కేంద్రంలో జరిగే ప్రదర్శన సభకు పెద్ద ఎత్తున కార్మికులు రైతు కూలీలు ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు)మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య, జిపి కార్మికులు గాదెపాక రవితేజ, సిర్ర యాదయ్య, నాంపల్లి సత్తయ్య సైదులు వెంకటయ్య అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నీ కలిసిన క్రాంతి నాయక్

ఆలేరు జనవరి 8( ప్రజా జ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శివలాల్ తండ కు చెందిన ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు క్రాంతి నాయక్ గురువారం ఐటీ శాఖ మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన అవంతిపురం సర్పంచ్

మిర్యాలగూడ, జనవరి 08,( ప్రజాజ్యోతి ): సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన వెంటనే గ్రామ అభివృద్ధికి నడుం బిగించారు మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం గ్రామ సర్పంచ్ వల్దాసు సుజాత సురేష్. ఎమ్మెల్యే బిఎల్ఆర్ సహకారంతో



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఐదు లక్షల రూపాయల నిధులతో గ్రామ బొడ్రాయి దగ్గర సిసి రోడ్డు నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత మాట్లాడుతూ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయకుల సహకారంతో గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా ముందుకు సాగుతామన్నారు. పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మోతె వెంకటయ్య, బొజ్జ వసంత, చెలిమెల్ల కవిత, వల్దాస్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందించాలి

**- డి ఈ వో బొల్లారం బిక్షపతి**

హాలియా,జనవరి8(ప్రజా జ్యోతి) ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి అన్నారు.గురువారం మండలంలోని కేజీబీవీ గురుకుల పాఠశాలలను సందర్శించి తరగతి గదిలో విద్యార్థులకు పలు సూచనలు చేశారు.మార్చిలో జరగబోయే వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు.అనంతరం వంట గదులను తనిఖీ చేసి నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు.భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ముచ్చర్ల శ్రీను, కేజీబీవీ ఎస్ఓ హైమావతి,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లలిత తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే చొరవతో కేతేపల్లిలో విద్యుత్ సమస్య పరిష్కారం

**నాంపల్లి,జనవరి, 08 (ప్రజా జ్యోతి);**

మండలంలోని కేతేపల్లి లో గత కొంతకాలంగా విద్యుత్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతుండేవారు. విద్యుత్ సమస్యను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి తెలపడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తన ప్రత్యేక చొరవతో 16 విద్యుత్ స్తంభాలతో పాటు నూతన లైన్ మార్గం, మరియు అంగన్వాడి పాఠశాల వద్ద 15 కెవి ట్రాన్స్ఫార్మర్ 25 కెవి ట్రాన్స్ఫారం గా మార్చడం జరిగింది. దానితో పాటు వ్యవసాయ భూములకు సరఫరా అయ్యే కరెంట్ స్తంభాల నుండి వెళ్ళే వైర్లు క్రిందికి ఉండగా ప్రమాదం జరిగే అవకాశం ఉండడంతో నూతనంగా 8 విద్యుత్ స్తంభాలు నాటి వాటిని సరి చేయడం జరిగింది. కేతేపల్లి గ్రామ విద్యుత్ సమస్య కొరత లేకుండా సహకరించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మరియు విద్యుత్ శాఖ అధికారులకు, కేతపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని వడ్లకొండ రమేష్ యాదవ్ ప్రత్యేక చొరవతో మరమ్మతులు చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



నాయకులు కోరే యాదయ్య, నూతన వార్డు సభ్యులు, వడ్లకొండ ప్రవీణ్ యాదవ్, పల్లేటి కర్ణాకర్, కాశీ మల్ల జంగయ్య, రాజబోయిన రాజు,మాజీ ఉప సర్పంచ్ వడ్లకొండ శంకర్ యాదవ్, మరియు నాయకులు ఎర్ల అంజయ్య, సోషల్ మీడియా దండిగా ఆంజనేయులు, వడ్లకొండ ప్రసాద్ యాదవ్, పల్లేటి క్రాంతి కుమార్, రాజబోయిన అనిల్, గ్రామపంచాయతీ సిబ్బంది పిల్లి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వీడియోగ్రఫీ పనులు స్థానికులకే ఇవ్వాలి

**స్థానిక వీడియోగ్రాఫర్లకు అవకాశం కల్పించండి**

**అధికారులకు అసోసియేషన్ విన్నపం**

**కోదాడ టౌన్, జనవరి 08 (ప్రజా జ్యోతి):**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వీడియోగ్రఫీ బాధ్యతలను



కోదాడ పట్టణానికి చెందిన వీడియోగ్రాఫర్లకు ఇవ్వాలని ది కోదాడ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు కోరారు.



గురువారం అసోసియేషన్ అధ్యక్షుడు వనపర్తి వర్మ ఆధ్వర్యంలో ఆర్డీఓ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవిలకు వినతి పత్రం అందజేశారు. అసోసియేషన్ కు బాధ్యతలు అప్పగించడంతో నైపుణ్యం ఉన్న వారిచే ప్రతి వార్డులోనూ, పోలింగ్ కేంద్రాల వద్ద వీడియో కవరేజ్ చేసేందుకు తమ సభ్యులు సిద్ధంగా ఉన్నారని వివరించారు. కొంతమంది పైరవీలు చేసుకునే వ్యక్తులకు అప్పగిస్తే నైపుణ్యం లేని వ్యక్తులచే సరిగా పనిచేయని కెమెరాలు తెచ్చి బాధ్యత లేనట్టుగా వ్యవహరిస్తారని వారి దృష్టికి తీసుకువెళ్లారు. అసోసియేషన్ సేవలు వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో కమిషనర్ నిబంధనల మేరకు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి స్వామి, ఉపాధ్యక్షులు వనం ప్రభాకర్, శ్యామల సైదులు, సంఘ సభ్యులు ఎస్ఎస్ శ్రీను, అశోక్, సైదులు, తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామం లో ఎటువంటి సమస్య లేకుండా చేయాలనీ ఆదేశాలు

**జారీ చేసిన సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి**

**భువనగిరి,రూరల్ జనవరి 8**

సామాజిక తెలంగాణ బిఎన్,తిమ్మాపురం లో గ్రామ సభను,సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి,అధ్యక్షత న గ్రామ పంచాయతీ,పాలకవర్గం ఉప సర్పంచ్,వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు సెక్రెటరీ శ్రీనివాస్ సమక్షంలో తొలి గ్రామ,సభను గ్రామ పంచా యతీ కార్యాలయం వద్ద నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా,సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మన గ్రామంలో, ఎలాంటి సమస్యలు ఉన్నా మన గ్రామ పెద్దలు చిన్నలు, ప్రజలందరి సహకారంతో, సలహాలు సూచనలు తీసుకుని,గ్రామ ప్రజలందరి ఐకమత్యం తో గ్రామంలో ని అన్నిసమస్యలను పరిష్కరిం చుకుందామని అన్నారు. అదే విధంగా,వార్డులలో డ్రైనేజీ, వాటర్,వీధిదీపాలు ఎలాంటి సమస్యలు ఉన్నమా పాలకవర్గం దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం చేస్తామని అన్నారు.గ్రామంలోని వార్డుల్లో దోమల సమస్యలు రాకుండా ఉండాలంటే,మొత్తం చెత్త చెదారాన్ని మరియు పిచ్చి గడ్డిని మొత్తం తీసివేయాలని సిబ్బందిని ఆదేశించారు.గ్రామ ప్రజలను మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు.వచ్చేది ఎండాకాలం కాబట్టి మన గ్రామంలో ఉన్న బోరు మోటర్లను మరియు చేతి పంపులను (బోరింగ్)రిపేర్లు చేయించి,అందుబాటులో కి తీసుకు వస్తామని అన్నారు.



# సొంత నిధులతో ఎల్ ఈ డి లైట్లు ఏర్పాటు చేసిన సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

**భువనగిరి,రూరల్ జనవరి 8**




(ప్రజాజ్యోతి)భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ఎల్ ఈ డి సోలార్ లైట్లను అందజేశారు.గ్రామంలో నివసిస్తున్న మరియు ఇండ్ల నిర్మాణం చేస్తున్న ప్రజలు రాత్రి వేళల్లో వీధి దీపాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నా మని,ఇండ్లకు సంబంధించిన పనిముట్లు దొంగతనానికి గురవుతున్నాయని సర్పంచ్ దృష్టికి తీసుకురాగా,వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని,తక్షణమే ఎల్ ఈ డి సోలార్ లైట్లను తెప్పించి గ్రామ పంచాయతీ సెక్రెటరీ కి అందజేశారు.అదే విధంగా త్వరలో నూతన గ్రామంలో వీధి దీపాలను స్తంబాలకు ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ సిబ్బందిని సర్పంచ్ ఆదేశించారు.అలాగే త్వరలో నూతన గ్రామంలో ఉన్న సెక్టార్ 1కి సంబంధించి రోడ్డు సమస్య ఉన్నందున ఆ భూమిని కోల్పేయే రైతులతో మాట్లాడి ఒప్పించి సెక్టార్ 1కి రోడ్డు సమస్యను పరిష్కరించి, అందులో ప్లాట్లు రానివారికి ప్లాట్లు ఇప్పించడం జరుగు తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఉడుత శారదా,ఆంజనేయులు, ఉప సర్పంచ్ పిన్నం శ్రీశైలం,వార్డు సభ్యులు దొంకేన పాండురంగం,జూపల్లి లావణ్య నర్సింహ,ఉడుత మణికంత, తోటకురి రమేష్, జిన్న నర్సింహ,పిన్నం హంసమ్మ సత్తయ్య,తోటకురి పాండు,పిన్నం కవిత పాండు, మాజీ సర్పంచ్ అన్నెపు రాములు,మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి,మోర నర్సి రెడ్డి,మాజీ వార్డు సభ్యులు వళ్ళందస్ పరమేష్,మాజీ కోఅప్షన్ సభ్యులు దొంకేన అశోక్,మాజీ పాలసంగం చైర్మన్ నకిరేకంటి నర్సింహ, మాజీ స్కూల్ చైర్మన్ ఉడిత మహేందర్,హరిబాబు భిక్షపతి,చంద్ర శేఖర్, సత్యనా రాయణ,మైసయ్య, శివనంద్, రాములు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం చర్చ



**ఆలేరు జనవరి 8 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కలనుపాక గ్రామంలో వేల ఏళ్ల చరిత్ర కలిగిన అతి పురాతనమైన శైవ క్షత్రం చండికాంబ సమేత సోమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ గురువారం చర్చించారు. అనంతరం జనవరి 17 నుండి 21 వరకు జరుగు రంభ పూరి జగద్గురువులు 35వ వార్షికో పీటర్ రోహణ మహొత్సవానికి ముఖ్య అతిథులుగా రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జతగాసి మహారాజు కర్లపూర్, రాజేశ్వర్ శివచార్య కర్ణాటక, సోమశివలింగ శివాచార్య మహాస్వామి, వీరు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల పట్టాలకు స్థలాలు కేటాయించి పొజిషన్ ఇవ్వాలి

**ఆలేరు జనవరి 8 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని బహదూర్ పేటలో సర్వేనెంబర్ 71 లో 75 మందికి గత ప్రభుత్వం ఇండ్ల పట్టాలను ఇచ్చిందని వాటికి స్థలాలు కేటాయించి పొజిషన్ ఇవ్వాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల తాసిల్దార్ ఆంజనేయులు కి వినతి పత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ గతంలో పట్టాలు ఇచ్చిన వారందరికీ వెంటనే స్థలాలు కేటాయించాలని అందుకు సహకరించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షలు పుట్ట మల్లేష్, సెక్రటరీ జనరల్ కుండే సంపత్ కుమార్, మాజీ కౌన్సిలర్ రాయపురం నర్సింలు, నాయకులు బాలరాజు ,శేఖర్ ,ఎల్లేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఔషధ దుకాణాలపై ఉక్కుపాదం

**చట్ట ఉల్లంఘనలపై ఔషధ శాఖ కఠిన చర్యలు**

**చట్ట ఉల్లంఘనలపై 3 దుకాణాలకు తాఖీదుల సిఫారసు**

**ప్రజారోగ్యంతో రాజీ లేదు.. ఔషధ తనిఖీ అధికారి బాలకృష్ణ**

**నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్సుల రద్దు**

**భువనగిరి జనవరి 8**

(ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఔషధ నాణ్యత ప్రమాణాల అమలుపై అధికారులు దృష్టి సారించారు. గురువారం జిల్లా ఇంచార్జి ఔషధ తనిఖీ అధికారి చౌటుప్పల్ మరియుఆత్మకూర్ మండలాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో ఔషధములు మరియు సౌందర్య సాధనముల చట్టం 1940 మరియు అందులోని నిబంధనలుఉల్లంఘించినందుకు చౌటుప్పల్ పట్టణంలోని రెండు ఔషధ,దుకాణాలకు, అలాగే ఆత్మకూర్‌లోని ఒక ఔషధ దుకాణానికి తాఖీదులు జారీ చేయాలని ఉన్నత అధికారులకు సిఫారసు చేసినట్లు తెలిపారు. అదే విధంగా,ఔషధ నాణ్యతను నిర్ధారించుటకు ఆత్మకూర్‌లోని ఒక ఔషధ దుకాణం నుండి ఒక రకం మందును నమూనాగా సేకరించి,రాష్ట్ర ఔషధ ప్రయోగశాలకు పంపనున్నట్లు ఔషధ తనిఖీ అధికారి వెల్లడించారు.తనిఖీల సమయంలో కొన్ని ఔషధ దుకాణాలు మూసివేసి ఉండటంతో,



సంబంధిత యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించార ు.ఔషధ వ్యాపారం ప్రజారోగ్యంతో నేరుగా ముడిపడి ఉన్న అంశం కావున ,వ్యాపారులు సేవా భావంతో వ్యవహరించాలని సూచించాం ు.భవిష్యత్తులో ఔషధ చట్టాన్ని ఉల్లంఘించి నట్లయితే చట్టపరమైన చర్యలు,తీసుకోవడమే కాకుండా, అనుమతులు రద్దు చేస్తామని ఔషధ తనిఖీ అధికారి హెచ్చరించారు.అలాగే వినియోగదారులకు విధిగా అమ్మకం రసీదులు ఇవ్వాలని స్పష్టం చేశారు.

# శ్రీనివాస్ పార్థీవ దేహానికి నివాళులు

## మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**ఆలేరు జనవరి 8( ప్రజా జ్యోతి)**

భువనగిరి జిల్లా మోటకొండూరు మండలానికి చెందిన వడ్డెబోయిన శ్రీనివాస్ అకస్మాత్తుగా మరణించడంతో వారి పార్థివ దేహానికి మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షలు బొట్ల యాదయ్య, పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



# క్రీడలు క్రమశిక్షణను ఐక్యతను పెంపొందిస్తాయి

**మూటకొండూరు సబ్ ఇన్స్పెక్టర్ అశోక్**

ఆలేరు జనవరి 8 (ప్రజా జ్యోతి)

యువత క్రీడలో పాల్గొనడం ద్వారా శారీరకంగా మానసికంగా దృఢంగా మారతారని క్రీడలు క్రమశిక్షణను ఐక్యతను పెంపొందిస్తాయని మోట కొండూరు సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామంలో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటు ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్లో మొదటి బహుమతిగా 20000 రూపాయలు, రెండవ బహుమతిగా 10000 రూపాయలను, నిర్వాహకులు ప్రకటించారు. ప్రతి మ్యాచ్కు 8 ఓవర్లు సెమీఫైనల్ మరియు ఫైనల్ మ్యాచ్ లకు 10 ఓట్లు ఆడున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాటూరు గ్రామ సర్పంచ్ జనే సిద్ధులు, పెద్ద బావి సర్పంచ్ వెలుపూల రజిత శ్రీరాములు, ఉప సర్పంచ్ భైరపాక రాములు, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇల్లెందుల మల్లేష్, ఎరుకల గణేష్, భైరపాక రవి ,జంపాల చందు ,బైరపాక సతీష్, మంతపురి ఉమేష్ , క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాలతో విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ? డా. కాటం రాజు

**చౌటుప్పల్, జనవరి 8 ( ప్రజా జ్యోతి )**

:చౌటుప్పల్ మండలంలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు,



కళాశాలల్లో జిల్లా కలెక్టర్, డీఎండహెచ్వో ఆదేశాల మేరకు గురువారం ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించినట్లు చౌటుప్పల్ మండల వైద్యాధికారి డా. కాటం రాజు తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించామని, ఆరోగ్య సమస్యలున్న వారికి అవసరమైన మందులను ఉచితంగా అందించామని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల్యమైన పోషకాహారం ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.ఇలాంటి వైద్య శిబిరాలు విద్యార్థుల ఆరోగ్య భద్రతకు దోహదపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డా. శివకుమార్, డా. నరేష్, డా. సౌజన్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచ్ పై యువనాయకుడు త్రిలోక్ చౌదరి అభిమానం

**మునగాల జనవరి 08 (ప్రజాజ్యోతి):**

మునగాల మండల కేంద్రం సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ పై యువనాయకుడు దేవినేని త్రిలోక్ చౌదరి తన అభిమానం చాటిన తీరు మండల కేంద్రంలో ఆకర్షణీయంగా మారింది.ప్రధాన రహదారులపై ఫ్లెక్సీలతో భారీ కటౌట్లను ఏర్పాటు చేసి తన అభిమానాన్ని చాటుకున్నాడు.ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున సర్పంచ్ గా గెలుపొందిన నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ ఫ్లెక్సీలు రూపంలో తన అభిమానాన్ని చాటుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు గురువారం ఒక పత్రికా ప్రకటనలు తెలిపారు. దేవినేని త్రిలోక్ చౌదరి మాట్లాడుతూ ప్రజా నాయకుడిగా మునగాల అభివృద్దే ద్యేయంగా ప్రయాణిస్తున్న నల్లపాటి వెంటే యువత ప్రయాణం కొనసాగుతుందని అన్నారు.నల్లపాటీపై అభిమానం,ప్రేమ,గౌరవాన్ని చూపించడానికి ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామన్నారు.మున్ముందు మునగాల మండల కేంద్రంలో సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ సారధ్యంలో యువ నాయకుడిగా అనేక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు.




# ఇకపై నో హెల్మెట్.. నో ఫ్యూయల్

**- డి.ఎస్.పి రాజశేఖర్ రాజు**

**హాలియా,జనవరి8(ప్రజా జ్యోతి)**







ఇకపై ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా పెట్రోల్ కోసం పెట్రోల్ బంకులకు వస్తే.. పెట్రోల్ పోయకూడదని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు సూచించారు.రోడ్డు భద్రతా మాసోత్సవాల భాగంగా ఎస్ పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు గురువారం హాలియా పట్టణంలో హెల్మెట్ ధరించి బైక్ నడిపి పోలీస్ సిబ్బందితో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు.ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని,రోడ్డు ప్రమాదాలలో తలకు తగిలే గాయాలతో మరణించే వారి సంఖ్య గణనీయంగా తగ్గించవచ్చని ఆయన అన్నారు.హెల్మెట్ ధరించడమనేది మీ కుటుంబానికి భరోసానిచ్చిన వారవుతారని ఆయన హితువు పలికారు.అలాగే నో హెల్మెట్.. నో ఫ్యూయల్ అనే నినాదంతో అన్ని పెట్రోల్ బంకులలో స్పష్టమైన బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మిర్యాలగూడ రోడ్డులోని పెట్రోల్ బంకును సందర్శించి హెల్మెట్ లేకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ సరఫరా చేయరాదని అవగాహన కల్పించారు.పెట్రోల్ బంక్ నిర్వాహకులు సిబ్బందికి ఈ నిబంధన అమలుపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు.కార్యక్రమంలో హాలియా సీఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి, ఎస్ ఐ సాయి ప్రశాంత్, నిడమనూర్ ఎస్ ఐ.ఎం సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిస్ బీపీ స్క్రీనింగ్ శిబిరం

**మునుగోడు, జనవరి,08, (ప్రజా జ్యోతి**




మునుగోడు మండల కేంద్రంలో సొలిపురం గ్రామంలో నిర్వహించిన డయాబెటిస్ (షుగర్) ఒ బీపీ స్క్రీనింగ్ టెస్ట్ మెడికల్ క్యాంప్ ఈరోజు కొనసాగిన ఈ శిబిరంలో సుమారు 150 మంది గ్రామ ప్రజలు పరీక్షలు చేయించుకొని వైద్యుల సూచనలు పొందారు. గ్రామ ప్రజలు కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి ఆరోగ్య శిబిరాలు పల్లెల్లో నిర్వహించడం గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య అవగాహన పెంపుకు చాలా అవసరమని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా వృద్ధులు, రైతులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామపంచాయితీ సర్పంచ్ నకిరేకంటి మురళీకృష్ణ ,లయన్స్ క్లబ్ తరపున ధన్యవాదాలు తెలిపారు. సందర్భంగా మాట్లాడుతూ శిబిరంలో గ్రామ ప్రజలకు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని గ్రామాల్లో ప్రజలు ఆరోగ్యానికి ఉండాలంటూ కోరుకున్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ట్రెజరర్ లయన్ మిర్యాల వెంకటేశం, లయన్ మిర్యాల వెంకటేశ్వర్లు, లయన్ మిర్యాల శ్రీనివాసులు, లయన్ నారబోయిన సుధాకర్, లయన్ రావిరాళ కూమారస్వామి, ఎస్.ఆర్. గిరి తదితరులు పాల్గొన్నా

# 'నక్ష'తో.. భూముల హద్దులు పక్కా..!

**పట్టణ భూములకు హక్కుల**

**రికార్డు ఏర్పాటు చేయడమే లక్ష్యం**

**నక్షకు పట్టణ ప్రజలు సహకరించాలి**

**కమీషనర్ జి. శ్రీనివాస్**

**మిర్యాలగూడ, జనవరి 08,( ప్రజాజ్యోతి ):**






నక్ష ( నేషనల్ జియోస్పటిల్ నాలెడ్జ్ - బేస్డ్ ల్యాండ్ సర్వే అఫ్ అర్బన్ హాబిటేషన్స్)తో పట్టణ పరిధిలోని భూముల హద్దులు, హక్కులు పక్కాగా నిర్ధారించబడతాయని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానికంగా మాట్లాడుతూ నక్ష అనేది భారత ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఏం ఓ ఆర్ డి) ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చేపడుతున్న ఒక ఫ్లాగ్‌షిప్ పథకమన్నారు.ఈ పథకం ద్వారా పట్టణప్రాంతాల్లోని భూములు మరియు ఆస్తులపై భౌగోళిక సమాచార ఆధారిత కడాస్ట్రల్ సర్వే నిర్వహించి, వ్యవసాయ భూముల తరహాలోనే పట్టణ భూములకు కూడా హక్కుల రికార్డు (ఆర్ ఓ ఆర్) ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నా మన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నక్ష పథకాన్ని పైలట్ ప్రాజెక్టుగా 10 మున్సిపాలిటీల్లో అమలు చేయడానికి ఎంపిక చేశారని వాటిలో మిర్యాలగూడ మున్సిపాలిటీ కూడా ఒకటని తెలిపారు.ఈ ప్రాజెక్టు కింద మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ఆస్తులపై వివరణాత్మక పట్టణ సర్వే (డి టి ఎస్) నిర్వహించి కడాస్ట్రల్ రీఉసర్వే చేపడతారన్నారు. ఇందుకోసం సర్వే ఆఫ్ ఇండియా ద్వారా ఫిబ్రవరి నెలలోవిమాన( ఏరియల్) సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. పట్టణానికి సంబంధించిన 2డి ఆర్థోఉరెక్టిఫైడ్ చిత్రాలు మరియు 3డి భౌగోళిక డేటారూపొందించబడుతుందన్నారు.అనంతరం, సర్వే డేటా ఖచ్చితత్వాన్ని నిర్ధారించేందుకు జి ఎన్ ఎస్ ఎస్ రోవర్లు మరియు డేటా సేకరణ టాబ్లెట్ల సహాయంతో గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియను నిర్వహిస్తారన్నారు. పట్టణ ప్రజలు తమ యొక్క ఇంటికి సంబంధించిన వివరాలు తెలియ జేయగలరని కోరారు.కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ నక్ష కార్యక్రమానికి పట్టణ ప్రజలు పూర్తిగా సహకరించగలరని కోరారు.ఇట్టి సర్వే కోసం లో మండల సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ అధికారులు వస్తారని వారికి సహకరించాలని కమిషనర్ శ్రీనివాస్ కోరారు.

# రామారావు ఆశయ సాధన కోసం కృషి చేద్దాం -ములకలపల్లి రాములు

**మునగాల జనవరి 08 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కొక్కిరేణి మాజీ సర్పంచ్ కామ్రేడ్ బహుదొడ్డి రామారావు ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు గురువారం కొక్కిరేణి గ్రామంలో 22వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహి ఈ సందర్భంగా ఆయన స్థూపం దగ్గర చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ,ముఖ్య అతిథిగా హాజరైన రాములు మాట్లాడుతూ తెలంగాణ సాయిధరైతంగా పోరాటంలో తదనంతరం జరిగిన అనేక ఉద్యమాలో రామారావు పాత్ర మరువలేనిదని అన్నారు ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ ఉద్యమ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు విద్యార్థి దశ నుండి విప్లవ రాజకీయాల్లోకి ఆకర్షితుడై విజయవాడలో తను చదువుని మధ్యలో వదిలేసి మునగాల పరగణ ప్రాంత రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించారని ఆయన కొనియాడారు ఆయన గొప్ప దాన గుణం అని ప్రతి పేద కుటుంబానికి కొక్కిరేణి గ్రామంలో సహాయం చేసిన గొప్ప నాయకుడని మేదరమెట్ల సీతారామయ్య కు చేదోడు వాదోడుగా ఉంటూ కార్యకర్తలను కాపాడడంలో రామారావు గారి పాత్ర అద్వితమైనది అన్నారు కొక్కిరేణిలో రామారావు ఇల్లు ఒక విప్లవ కేంద్రంగా భోజనశాలగా మార్చేసి కార్యకర్తలకు రక్షణ కల్పించడంలో మార్క్సిస్టు పార్టీ ఉద్యమానికి మంచి కృషి చేశారని




వారు చెప్పారు ఈ లాంటి మహానుభావులు ఆశయ సాధన కోసం ప్రతి యువకుడు ముందుకు రావాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు , గ్రామ సర్పంచ్ దాసరి శీను ,సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు ,మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య, గ్రామ మాజీ సర్పంచ్ రావు పేట వెంకన్న ,మాజీ ఉప సర్పంచ్ రావులపెంటబ్రహ్మం, ములకలపల్లి సైదులు, వార్డు మెంబర్లు ములకలపల్లి ఝాన్సీ, లక్ష్మ, ముంతా సైదులు ,డివైఎఫ్ఐ నాయకులు మామిడి గురుమూర్తి , ములకలపల్లి నాగరాజు, మామిడి కురుమూర్తి, రావులపెంట అంజయ్య , రావులపెంట సైదులు, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# నల్లబండగూడెం పాఠశాలల్లో రోడ్డు భద్రతా అవగాహన

**చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నియమాలు అలవర్చుకోవాలి**

**రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరించిన కోదాడ ఎంవీఐ**

కోదాడ రూరల్. జనవరి 8( ప్రజా జ్యోతి ) కోదాడ యూనిట్ ఆఫీస్ ఆధ్వర్యంలో మాంటెసోరి స్కూల్, న్యూ విజన్ స్కూల్ మరియు జడ్పిహెచ్ఎస్ నల్లబండగూడెంలో రోడ్డు భద్రతా





అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యూనిట్ ఆఫీస్ కోదాడకు చెందిన మోటార్ వాహనాల ఇన్‌స్పెక్టర్ జిలానీ షేక్ (ఎంవీఐ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులకు రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరిస్తూ. హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే నిబంధన, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను కచ్చితంగా పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నియమాలు అలవర్చుకుంటే ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఆఫీస్ కోదాడ రవాణా శాఖ సిబ్బంది, జి.ఆర్. చరణ్ (ఏఎంవీఐ), సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాళ్లు, హెచ్‌ఎమ్‌లు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొని రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేశారు.

# నిరుద్యోగ యువకులు స్వయంకృషితో ఎదిగి విజయం సాధించాలి

**సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రాచకొండ ఫుడ్ కోర్ట్ హోటల్ ప్రారంభం**

**ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ భాస్కర్, సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపురం,**

జనవరి 08, (ప్రజాజ్యోతి) : నిరుద్యోగ యువకులు స్వయంకృషితో ఎదగాలని ఈ యల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ భాస్కర్ పిలుపునిచ్చారు. గురువారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నూతనంగా గవ్వల సందీప్, వెలిజాల శ్రీను లు ఏర్పాటు చేసిన రాచకొండ ఫుడ్ కోర్టు హోటల్ ను స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి లతో కలిసి ఈ ఎల్వి ఫౌండేషన్ చైర్మన్



భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ యువత స్వయం ఉపాధి వైపు దృష్టి సారించాలన్నారు. స్వయంకృషితో ఎదిగి విజయం సాధించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ ఈ ఎల్వి అశోక్, సభ్యుడు పట్నం బాలకృష్ణ, చిమిర్యాల సర్పంచ్ ఉప్పల రమేష్ గౌడ్, స్థానిక ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, పుట్టపాక ఉప సర్పంచ్ బండమీది కిరణ్ కుమార్, గుజ్జ ఉప సర్పంచ్ వెలిజాల శ్రీను, పలువురు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ పార్టీల నాయకులు ఈఎల్వి ఫౌండేషన్ సభ్యులు ప్రజలు హాజరయ్యారు. అనంతరం ముఖ్య అతిథులను హోటల్ యాజమాన్యం శాలువాలతో సన్మానించారు.

# రాష్ట్రపతి భవన్ లో సంక్రాంతి సంబరాలు

**హాజరైన టంగుటూరు ఒగ్గు డోలు బృందం**

**ఆలేరు జనవరి 8( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన బండి రమేష్ ఒగ్గుడోలు బృందం హైదరాబాదులోని రాష్ట్రపతి భవనంలో ఉద్యాన ఉత్సవం 2026 జనవరి 8 నుండి 11 వరకు జరిగే సంక్రాంతి ఉత్సవాలలో ఈ కళాబృందం పాల్గొని ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా




అవకాశం కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర భాష సంస్కృతిక శాఖ తెలంగాణ రాష్ట్రానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఒగ్గుడోలు బృందం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని కలిసిన ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన భాస్కర్ సోదరులు**

సంస్థాన్ నారాయణపురం,
జనవరి 08, (ప్రజా జ్యోతి) : మాజీ మంత్రి టిఆర్ఎస్ నేత గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డిని ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ భాస్కర్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హైదరాబాదులోని ఆయన నివాసంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్, డైరెక్టర్ అశోక్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డిని సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# ఇంటర్ బోర్డ్ ప్రత్యేక అధికారి భీమ్ సింగ్ కళాశాల పరిశీలన

నార్కట్ పల్లి, జనవరి 8 ( ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని పభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్ బోర్డ్ ప్రత్యేక అధికారి డిప్యూటి సెక్రెటరీ భీమ్ సింగ్ విద్యార్థుల యొక్క ఉత్తీర్ణత పెంచే విషయంపై అధ్యాపకులకు 40 రోజుల యాక్షన్ ప్లాన్ తయారుచేసి రాబోయే వార్షిక పరీక్షలకు చదువులో వెనుకబడిన విద్యార్థులను సంసిద్ధం చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ కళాశాలలో రాబోయే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల



పరికరాల కొనుగోలు కోసం 50,000/- ప్రభుత్వం నుంచి మంజూరు చేశారని తెలిపారు. ప్రాక్టికల్స్, సి.సి కెమెరాలు, రికార్డ్స్, స్టడీ అవర్స్,తరగతులను, పరిశీలించారు. ఉపయోగించి మంచి ర్యాంకు సాధించా లని,సలహాలు,సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రవ ంలో ప్రిన్సిపాల్ బాలాజీ, అధ్యాపకులు ,నడింపల్లి వెంకటేశ్వర్లు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖైదీలకు సకాలంలో బెయిల్ ఇవ్వకపోవడంపై నిరసన

**మిర్యాలగూడ,జనవరి 08( ప్రజాజ్యోతి )**

:ఏళ్లతరబడి జైళ్లలో మగ్గుతున్న కొందరు ఖైదీలకు బెయిల్ ఇవ్వకపోవడం, వెనిజులా పై ట్రంపు కర్ర పెత్తనానికి నిరసనగా ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో గురువారం మిర్యాలగూడ ఎన్ఎస్పీ క్యాంపు లోని తెలంగాణ అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఏ నేరం చేయకుండా నిజాలు మాట్లాడినందుకు, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించినందుకు, ముస్లిం లైతే మొత్తం వ్యవస్థ కక్షపూరితంగా వ్యవహారిస్తూ ఉన్నారని ఆరోపించారు.ఢిల్లీ అల్లర్ల కేసులో జైల్లో ఐదేళ్లుగా ఉన్న బెయిల్ ఇవ్వడంలో న్యాయ స్థానాలు దుర్మార్గంగావ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ దుర్మార్గా లకు వ్యతిరేకంగా ప్రజలు ప్రశ్నించాల్సిన అవసరముందన్నారు. జైళ్ళలో మగ్గుతున్న రాజకీయ ఖైదీలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన వెనిజుల అధ్యక్షుడు నీకోలస్ మడురో, ఆయన సతీమణి సిలియా ఫ్లో?రెసా లను వెంటనే విడుదల చేయాలని, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో




ప్రజాసంఘాల ఐక్య వేదిక కన్వీనర్ బీసం రామయ్య, భారత్ బచావో జిల్లా కన్వీనర్ ఉదయ, కిరణ్మయి, సామాజిక వేత్త డాక్టర్ జె.రాజు, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, విద్యా వంతుల ఐక్య వేదిక అధ్యక్షుడు అంబటి నాగయ్య, ముస్లిం విద్యావంతుల ఐక్య వేదిక అధ్యక్షుడు మౌజమ్ హుస్సేన్, జమైతే అవామ్ అధ్యక్షులు ఎం.ఎ. సమీఖాద్రి, తెలంగాణ హఫీజ్, అమిర్ షరీఫ్, మహబూబ్ అలీ లు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

రాజాపేట జనవరి 8 (ప్రజా జ్యోతి) రాజపేట మండల విద్యా వనరుల కేంద్రం ఎంఆర్సి వద్ద గురువారం టీఎస్ యుటిఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ ఎంఈఓ చందా రమేష్ చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలు బలోపేతము చేయడానికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. రకాల జీవోలు సర్వీస్ నిబంధనలు తెలుసుకోవడానికి ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు రాపోలు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి జూల మహేందర్ , జిల్లా బాధ్యులు జూకంటి కరుణాకర్ , సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి,




ఉపాధ్యాయురాలు శ్రీలత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# కోదాడలో భక్తిపారవశ్యం శ్రీ కామాక్ష వైభవం

**వైభవంగా 'శ్రీ కామాక్ష వైభవం తరలివచ్చిన భక్తులు**

**అమ్మవారి కృపతో లోకకల్యాణం జరగాలి**

**ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య**

**కోదాడ టౌన్,జనవరి 08 ( ప్రజా జ్యోతి):**

కోదాడ: ఆధ్యాత్మిక చింతనతోనే సమాజంలో శాంతి నెలకొంటుందని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య అన్నారు. గురువారం కోదాడలో నాగబండి వీరయ్య భద్రమ్మ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'శ్రీ కామాక్ష వైభవం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంచీపురం కామాక్ష అమ్మవారి దివ్య చరిత్రను తెలుసుకోవడం మనందరి అదృష్టమని, అమ్మవారి ఆశీస్సులతో ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షంచారు. కాంచీపురం నుంచి విచ్చేసిన ప్రధాన అర్చకులు సి.ఆర్. నటరాజ శాస్త్రి గారు అమ్మవారి వైభవాన్ని వివరించడం అభినందనీయమన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలలో నైతిక విలువలను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. యర్రా భారతమ్మ, యర్ర శ్రీనివాసరావు, జ్యోతి, చంద్రశేఖర్ అనూష, వశిష్ట, గాయత్రి, విధిజ్ఞా చారుహాసిని



కుటుంబ సభ్యులు వేడుకలను పర్యవేక్షంచారు. ఈ కార్యక్రమంలో నాగు బండి రంగా,పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితులకు నష్టపరిహారం, ప్రభుత్వ సంక్షమ పథకాలు అందించాలని కలెక్టర్ కు వినతి



**భువనగిరి,జనవరి 8**

(ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా లో గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితులకు నష్టపరిహారం, ప్రభుత్వ సంక్షమ పథకాలు అందించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ హనుమంతు రావుకు , యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక మంది అట్రాసిటీ కేసుల బాధితులకు కొంత వరకు పరిహారం అందిందని ఆయన అన్నారు. మిగిలిన పరిహారం, ప్రభుత్వ సంక్షమ పథకాలు వెంటనే అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన వారిలో నాయకులు నల్ల కృష్ణ తదితరులు ఉన్నారు

## రాజాపేట లో కాంగ్రెస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



రాజాపేట జనవరి 8 (ప్రజా జ్యోతి) ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చే ప్రత్యేకంగా ముద్రించబడిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను గురువారం రాజపేటలో ఆవిష్కరించారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టగా రాజపేట మండలంలోని సర్పంచులు పార్టీల బాధ్యులు మహిళా నాయకులు మాజీ ప్రతినిధులు యువకులు, కార్యకర్తలు బీర్ల అభిమానులు పాల్గొన్నారు. అనంతరం క్యాలెండర్ల పంపిణీ జరిగింది.

# బొగ్గుబట్టి లో బాల కార్మికులను అదుపులోకి తీసుకున్న స్మైల్ బృందం.....

**రాజాపేట జనవరి 8 (ప్రజా జ్యోతి)**

రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామ సమీపంలోని బొగ్గుబట్టీలో కొనసాగుతున్న బాల కార్మికులను గుర్తించిన స్మైల్ బృందం అదుపులోకి తీసుకున్నారు. గురువారం ఉదయం స్మైల్ బృందం ఆకస్మిక తనిఖీలు చేపట్టి బాల కార్మికులను అదుపులోకి తీసుకొని భువనగిరిలోని పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చి, ఇలాంటి సంఘటనలు పునారావృతం కావద్దని హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తులు స్వీకరణ

–దళారులను నమ్మి మోసపోవద్దు

–ఆర్డీవో శ్రీనివాసులు,తాసిల్దార్ బండ కవిత

**హుజూర్ నగర్ జనవరి 08 (ప్రజా జ్యోతి)**

మున్సిపాలిటీ పరిధిలోని సీతారామస్వామి గట్టు వద్ద నిర్మించిన ఇందిరమ్మ గృహాలకు గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఆర్డిఓ శ్రీనివాసులు తహసిల్దార్ బండ కవిత దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు దారులను నాలుగు కౌంటర్లు లో 28 వార్డులు వారిగా విభజన చేశారు. ఒకటి కౌంటర్లో 1 నుండి7 ,రెండో కౌంటర్లో 8 నుండి 14 ,మూడో కౌంటర్లు, 15 నుండి 21, 4 కౌంటర్లు 22 నుండి 28 ,వార్డుల వారిగా విభజించారు. దరఖాస్తులు స్వీకరించేవారు రిసీవ్ కార్యాలయం ముద్రవేసి దరఖాస్తారునికి ఇస్తారు. గతంలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు కూడా నూతనంగా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. సెలవు దినములు దరఖాస్తుల స్వీకరణ ఉండదన్నారు ఈనెల 8 నుండి 20 వరకు దరఖాస్తులు



స్వీకరించటం జరుగుతుందన్నారు లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునే క్రమంలో దళారులకు కార్యాలయం ఇబ్బందిగాని ఎలాంటి డబ్బులు ఇవ్వరాదని వారు తెలిపారు. అర్హులైన ప్రతి ఒకరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎంక్వయిరీ కు వచ్చే అధికారులకు కూడా ఎలాంటి డబ్బులు ఇవ్వరాదని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా ఇందిరమ్మ గృహం వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుల పోరు దీక్షను జయప్రదం చేయండి.. అభ్యుదయ చిరంజీవి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 08(ప్రజాజ్యోతి)**

:తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ తలపెట్టిన హలో కళాకారుడా చలో హైదరాబాద్ ఉద్యమ కళాకారుల పోరుదీక్ష కరపత్రాన్ని గురువారం జిల్లా కేంద్రం నందు తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అభ్యుదయ చిరంజీవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కోసం ఆడి పాడినటువంటి కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలని గత పది సంవత్సరాలుగా ఉద్యమించిన కళాకారులకు గత ప్రభుత్వం 550 మంది కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ రాష్ట్ర కోసం అహర్నిశలు శ్రమించిన నిజమైన ఉద్యమ కళాకారులకు అన్యాయం చేసిందని అన్నారు.రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 1000 మందికి సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మేనిఫెస్టోలో పెట్టి అధికారం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న కళాకారులను మభ్యపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకనే ఉద్యోగాల సాధన లక్ష్యంగా 20వ తారీకు ఇందిరా పార్క్ కళాకారుల పోరు దీక్ష నిర్వహించబడుతుందని అన్నారు.కళాకారులకు మద్దతు ఇవ్వడానికి సామాజిక ఉద్యమాల పితామహుడు మహాజననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ,జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొననున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి పాముల కృష్ణయ్య కంకణాల అంజి గురజాల క్రాంతి పాముల కృష్ణయ్య జల్ల సువర్ణ పోలంపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

పురుగుల మందుల దుకాణదారులకు హెచ్చరికలు

**నూతనకల్ .. జనవరి 08 ప్రజాజ్యోతి :**

నూతనకల్ మండల రైతు వేదిక నందు తుంగతుర్తి సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ బాబు ఆదేశానుసారం నూతనకల్ మండల వ్యవసాయ క్వాలిటీ కంట్రోల్ ఇన్చార్జ్



అధికారిగా కృష్ణకాంత్, నూతనకల్ మండల వ్యవసాయ ఎక్స్టెన్షన్ ఇంచార్జ్ అధికారిగా భుషిగంపల జానయ్యలు గురువారం పదవి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ,పైఅధికారుల ఆదేశానుసారం వ్యవసాయ శాఖలో ప్రవేశపెట్టే అన్ని రకాల ప్రభుత్వ పథకాలను రైతుల వద్దకు తీసుకువెళ్లి వారికి లబ్ధి చేకూరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. క్రింది స్థాయి సహఉద్యోగులతో, ప్రజాప్రతినిధులతో కలిసి పనిచేస్తామని వారు తెలిపారు. అనంతరం తుంగతుర్తి ఏడిఏ రమేష్ బాబు ఆధ్వర్యంలో మండలంలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమ ందుల దుకాణం డీలర్లతో సమావేశాన్ని నిర్వహించారు. దుకాణదారులు యూరియా కృత్రిమ కొరత సృష్టించరాదని, అన్ని రకాల లైసెన్సులు కలిగి ఉండాలని, ( విక్రయించాలని తెలిపారు..

# ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ గా శంకర్ నాయక్ ప్రమాణస్వీకారోత్సవానికి పెద్ద ఎత్తున తరలిన కాంగ్రెస్ శ్రేణులు, ఎమ్మెల్యే బి ఎల్ ఆర్





**మిర్యాలగూడ, జనవరి 08,( ప్రజాజ్యోతి ):**

ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ గా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ గురువారం హైదరాబాదులోని గాంధీభవన్ లో ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్ష నటరాజన్, మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమక్షంలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు, శంకర్ నాయక్ అభిమానులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మరెడ్డి ( బిఎల్ఆర్ ), రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, మాలోత్ దశరద్ నాయక్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శంకర్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంపీడీవో ఆకస్మిక తనకి

**నూతనకల్.. జనవరి 08 ప్రజాజ్యోతి:**

మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామపంచాయతీని మండల అభివృద్ధి అధికారి సునీత గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలోని రికార్డులను పరిశీలించడంతోపాటు గ్రామంలోని నర్సరీని, నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడి భవన నిర్మాణాన్ని పరిశీలించారు. నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆమె సూచించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాండవుల లింగయ్య, పంచాయతీ కార్యదర్శి శృతి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి పరామర్శ

నూతనకల్.. జనవరి 08 ప్రజాజ్యోతి:

మండల పరిధిలోని రామలింగాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మూరగుండ్ల సైదులు తండ్రి మూరగుండ్ల చంద్రయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు వారి పార్థివ దేహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, గ్రామశాఖ అధ్యక్షులు మొగుళ్ల వెంకన్న, నాయకులు కొచ్చర్ల బాబు, రేసు వెంకటేశ్వర్లు, బత్తుల విద్యాసాగర్, బత్తుల విజయ్ కుమార్, ఇమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, మిరియాల చిరంజీవి, బండి అనిల్, వీరమల్ల యాదగిరి, పాల్వాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

